## 753

యేసు క్రీస్తను - జీవ వాక్యమా నన్ను నడుపుమా - మోక్షపదమున ॥

1. ఆదినుండి తండ్రితో - కలిసియున్న వాక్యమా
   పరిపూర్ణమైన - సంతోషమొంద
   సహవాస మొన గూర్చుమా ॥
2. లోకమునకు వెలుగవై - తేజరిల్లు వాక్యమా
   జీవంపు వెలుగు - ప్రసరింప జేసి
   కనువిప్పు కలిగించుమా॥
3. సత్యమైన వాక్యమా నిత్యమైన వాక్యమా
   వాక్యంబు నెపుడు - గైకొంచు నటచే
   పరిపూర్ణ స్థితి నిమ్మయా॥
4. ప్రాణమే యర్పించిన - ప్రేమయైన వాక్యమా
   మరణంబు నుండి - జీవంబు నొందే
   పరమున్ ప్రసాదించుమా ॥
5. మంచి చెడుల నెల్లను - ఎంచి చూపు వాక్యమా
   వంచించు ఆత్మన్ - ఖండించి గెలవన్
   శుద్ధాత్మ బలమిమ్మయా ॥
6. సజీవమై. శక్తియై - వాడియైన వాక్యమా
   ప్రాణాత్మలందు - శోధించి, వెదకి
   సంపూర్ణ స్థితి నిమ్మయా ॥

- సి.ఎ.జె.ప్రసాదరావు

## 754

పల్లవి:ఓ నీతి సూర్యుడా క్రీస్తేసు నాథుడా
నీ దివ్య కాంతిని నాలో నుదయింప జేయుమా,
ప్రభూ నన్ను వెలిగించుమా॥

1. "నేనే లోకానికి - వెలుగై యున్నా" నని
   "మీరు లోకానికి - వెలుగై యుండా" లని
   ఆదేశించినావు గాన - నాలో నుదయించుమా,
   ప్రభూ నన్ను వెలిగించుమా ॥



## 755

అద్భుతమైన నీ కృపలో మమ్ము మలచుము ఓ ప్రభూ
అనంతమైన నీ కృపలో మమ్ము మార్చుమో ప్రభో
మమ్ము మార్చుము

1. ఎన్నో అఘముల నెరిగి చేసితిమి
   తిన్నని మార్గము తొలగి తిరిగితిమి
   కానరాని క్రియలెన్నో చేసి
   మనసున శాంతి లేదాయను ॥అద్భుత॥
2. స్వనీతియే మాకతిశయమాయను
   సత్క్రియలే మా కాస్పదమాయెను
   మతి లేని క్రియలతో మేము అలసి యుంటిమి
   పతితులమై కృపన్ వేడితిమి ॥అద్భుత॥
3. కలువరిలో మా కలుషము బాపితివి
   సిలువలో బలియై ప్రేమను చూపితివి
   విలువను కూర్చి మమతల నొసగె
   పలువిధ కృపలను ఇచ్చితివి
4. నీ కృపయే మా భయమును తీర్చెను
   పాపము బాపి మా కభయము నిచ్చెను
   నీ కృపయే మాకాధార మాయెను
   మా దోష భారము తొలగించెను ॥అద్భుత॥

- రెవ.జి.యస్.సువర్ణరాజు

## 756

సమృద్ధి జీవము క్రీస్తునిలో పొందుండి ప్రియులారా
ప్రవహించుచున్నది జీవ నది త్రాగుడి ప్రభుపేర
యేసే నిత్య జీవము యేసే జీవ మార్గము
యేసే నిజదైవము నమ్మినవారికి పరలోకము

1. జీవుల కన్నులు ప్రభువైపు - చూచును ఆహారము కొరకు
   ప్రేమతో దయచేయును ప్రభువు - కోరినవరములను